www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

20 శనివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# నామినేషన్ వేసిన రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం రాయచోటిలోని ఆర్డిఓ కార్యాలయంలో ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను రాయచోటి రిటర్నింగ్ అధికారి రంగస్వామికి సమర్పించారు. రాంప్రసాద్ రెడ్డి ముందుగా టిడిపి కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడ వేదపండితుల నుండి ఆశీర్వాదాలు తీసుకుని అక్కడి నుండి తన సతీమణి హరిత రెడ్డితో కలిసి ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని నామినేష్ పత్రాలను సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ తన గెలుపు ఎప్పుడో ఖరారైందని, అధిక మెజారిటీతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున రాయచోటి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఎంతో ఆవశ్యకత గుర్చి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గత ఐదు సంవత్సరాలు వైసిపి దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గత 50 రోజులుగా ఎన్నికల ప్రచారంలో ఉన్నమన్నారు. రాబోయే కాలంలో రాయచోటిని అభివృద్ధి చేస్తామన్నారు.

# జయన్నకు జేజేలు



**పసుపుమయమైన తంబళ్లపల్లి - ఉప్పొంగిన అభిమానం**
**నామినేషన్ సమయంలో పోటెత్తిన జన సందోహం,,**
**పోలీసుల తీరుపై ఆవేదన వ్యక్తం చేసిన టిడిపి అభ్యర్థి**
**నామినేషన్ దాఖలు చేసిన దాసరపల్లి జయచంద్రారెడ్డి,**
**దాసరపల్లి కల్పనా రెడ్డి**

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఎన్నడూ లేని విధంగా జన జాతర మరిపించేలా అశేష జనవాహినితో ఆయన అట్టహాసంగా టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తంబళ్లపల్లిలో జయన్నకు జేజేలు పలుకుతూ, ఆయనకు మద్దతుగా టిడిపి శ్రేణులు కార్యకర్తలు తన అభిమానాన్ని చాటుకున్నారు, ఆరు మండలాల నుండి దాదాపు 20,000 మంది ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడంతో తంబళ్లపల్లి ఎక్కడ చూసినా పసుపు మాయమైంది. ఉదయం నుండే తంబళ్లపల్లెకు సమీపంలోని పరసతోపులో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వందలాది వాహనాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వేలాది వాహనాలతో తరలివచ్చారు. పరసతోపు నుండి టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డి ఆయన సతీమణి కల్పన జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, బిజెపి రాష్ట్ర నాయకుడు గోపాల్ రెడ్డి లు అశేష జన వాహినితో ఊరేగింపుగా తంబళ్లపల్లె క్రాస్ రోడ్డు సమీపానికి చేరుకున్నారు. అక్కడనుండి అభ్యర్థులతో పాటు నాయకులు కార్యాలయంలోకి ప్రవేశించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా దాసరిపల్లి జయచంద్రారెడ్డి మొదట 2.20 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేయగా ఆయన సతీమణి దాసరిపల్లి కల్పన తెలుగుదేశం పార్టీ డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

**ఒక్కొక్కరికి ఒక్కొ రూలా?**

నామినేషన్ సమయంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క రూల్ పెడుతున్నారని టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న మెయిన్ గేట్ వరకు ఎంట్రీ ఇచ్చి, నేడు 200 మీటర్ల వరకు నో ఎంట్రీ నిబంధనలు పెట్టడం ఏమిటని, ఇదేనా పోలీసులు ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన జన సందోహానికి పోలీసులు సాధారణంగా మెయిన్ గేట్ వరకు ఎంట్రీ ఇచ్చారు. ఓ దశలో నామినేషన్ పూర్తి చేసుకొని వస్తున్న ద్వారకనాథ్ రెడ్డి ని కలుసుకునేందుకు కార్యాలయంల లోపలికి చొచ్చుకొచ్చారు. అయినా పోలీసులకు ఏ అతిక్రమణ కానరాలేదు. అదే శుక్రవారం టిడిపి నామినేషన్ కావడంతో పోలీసులు బలగాలు పెంపుతో పాటు పటిష్ట బందోబస్తు పేరుతో ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించడం చూసి స్థానిక ప్రజలు ఇదేమి దౌర్భాగ్యం అని ముక్కున వేలు వేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఒకరికి ఒక న్యాయం మరొకరికి ఇంకో న్యాయమా ఇది ప్రజాస్వామ్యం అంటారా అని వాపోతున్నారు.

**పోలీసుల లాఠీచార్జ్,**
**రాళ్ళు విసిరిన టిడిపి కార్యకర్తలు.. ట్రైనీ డిఎస్పి కి స్వల్ప గాయం**

పోలీసులు గురువారం జరిగిన వైకాపా నామినేషన్ కార్యక్రమానికి కార్యాలయం గేటు వరకు కార్యకర్తలను అనుమతించి నేడు మా టిడిపి కార్యకర్తలకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం పై కార్యకర్తలు తీవ్ర ఆగ్రహంతో రెచ్చిపోయారు. నిన్న వైకాపా నాయకులకు ఎలా అనుమతించారని నేడు మాకు అనుమతి ఇవ్వాలని పోలీసులను నిలదీసి దారి వదలాలని బారికేడ్లను తోయడానికి ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు లాఠీ చార్జింగ్ కు దిగారు. దీంతో రెచ్చిపోయిన వేలాదిమంది కార్యకర్తలు రాళ్లు విసిరారు. ఈ ఘటనలో ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ కు తలకు స్వల్ప గాయమైంది. దీంతో ఆ ప్రాంతం లో పోలీసులు, టిడిపి నాయకుల తోపులాట చోటుచేసుకుని తీవ్ర ఉద్రిక్తత కు దారితీసింది. హుటాహుటిన టిడిపి నాయకులు తమ కార్యకర్తలకు సర్ది చెప్పి అక్కడ నుండే నడుచుకుంటూ నామినేషన్ వేయడానికి తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మనం చదువుకున్నాం సంస్కారవంతంగా ప్రవర్తిద్దాం. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరిద్దాం. మన అధినాయకుడు చంద్రబాబు మనకు న్యాయం, ధర్మం వైపు నడవాలని సూచించారు. ఆయన ఆదేశాలను పాటిద్దాం.పోలీసులు ప్రవర్తించిన తీరును వారి విజ్ఞతకే వదిలేద్దాం. ఇలాంటి చిల్లర వేషాలకు ఆవేశాలకు లోను కాకూడదని ఎన్నికలలో మన

4లో

# వటపత్ర శాయి అలంకారంలో శ్రీరామచంద్ర చిద్విలాసం



ఒంటిమిట్ట. మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం ఉదయం టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వటపత్ర శాయి అలంకారంలో శ్రీ కోదండరామ స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోదండరామస్వామిని నూతన వస్త్రాలతో, వివిధ రకాల కనక, భూషణ పుష్పమాలికలతో వటపత్ర శాయి అలంకారంలో తీర్చిదిద్ది పల్లకిపై ఆసీనులను గావించి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో భజనలు, కోలాటాలు, కేరళ నృత్య ప్రదర్శనలు, కేరళ భజంత్రీలు ప్రత్యేకంగా భక్తులను ఆకర్షితులను చేశాయి. ఈ కార్యక్రమము కన్నుల పండుగగా సాగింది. పుర ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవంలో పాల్గొని కోదండరామస్వామికి మంగళ హారతులతో నీరాజనం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, సూపర్నెం సూపర్నెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. పురాణాల ప్రకారం జల ప్రళయం సంభవించినప్పుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతు చిన్న శిశువుగా భక్తులకు దర్శనమిస్తాడు. కుడికాలు యొక్క బొటన వ్రేలిని నోట్లో పెట్టుకుని ఆస్వాదిస్తుంటాడు. ఈ అపురూపమైన ఘట్టాన్ని శ్రీరామచంద్రుడు శ్రీమహా విష్ణువుగా గ్రామోత్సవంలోని

4లో

# పుల్లంపేట వైసీపీలో ముసలం

**వైకాపా ఎవరు సొత్తు కాదంటున్న అసమ్మతి నేతలు**
**ఎంపీపీ కి వ్యతిరేకంగా గళం విప్పిన అసంతృప్తి నాయకులు**
**పార్టీలో తమకు మర్యాద లేదంటూ నిరసన**
**పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలు,,,**
**కష్టపడే నాయకులకు గుర్తింపు లేదంటూ ఆగ్రహం,,,**
**ఇరు ప్రచారాలకు హాజరైన ఎమ్మెల్యే కొరముట్ల,,**

పుల్లంపేట, మేజర్ న్యూస్: వైసిపి కంచుకోటలో అగ్గి రాజేసుకుంది. ఇన్నాళ్లు ఒకటిగా ఉన్న వైసిపి నాయకులు ప్రస్తుతం విభేదాలతో ఎవరికి వారు వేరువేరుగా ప్రచారాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. పుల్లంపేట ఎంపీపీకి వ్యతిరేకంగా అసంతృప్తి నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తున్నారు. శుక్రవారం ఉదయం కనకాద్రమ్మ సమక్షంలో ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన



8 లో

సూర్య

## సంక్షేమ పథకాలు కొనసాలంటే జగన్ రావాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మం డలం వెంకటరాచ పల్లి గ్రామ పంచాయతీలోని అరుంధతి వాడ, హరి జన వాడల నందు మరొక మారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డిని, తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి అభ్యర్థించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను అభ్యర్థించడం జరిగింది ప్రభుత్వం ప్రజలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ ఉందని అవి సజావుగా కొనసాగాలంటే కచ్చితంగా తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వస్తేనే సాధ్యమని చంద్రబాబు నాయుడుని ప్రజలు నమ్మరని నమ్మకద్రోహానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని ఎమ్మెల్యే కొరముట్ల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులు రెడ్డి , సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, మలి శెట్టి వెంకటరమణ స్టేట్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్,లింగం ఎంపిపి చంద్ర, లింగం లాక్ష్మీకర్,ఓజి శ్రీనివాసులు రెడ్డి, బీసీ నాయకులు సిద్దయ్య,శివా రెడ్డి,దేవ రాజు, విజయ భాస్కర్ రెడ్డి,హజరత్,నవీన్,నరసింహ,సర్పంచులు బాలు,సుబ్రమణ్యం రెడ్డి ,ఎంపీటీసీలు,కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబులెన్స్‌కు దారి వదలని కూటమి నేతలు



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె టీడీపీ, జనసెన, బిజెపి కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా పార్టీ కార్యాలయం, బెంగళూర్ బస్టాండ్ నుండి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. అదే సమయంలో పుంగనూరు రోడ్డు వైపు నుండి రోగిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తీసుకొని వెళ్లుతున్న 108 నామినేషన్ వేయడానికి వస్తున్నవారికి ఎదురు వచ్చింది. ఈ క్రమంలో స్థానిక మునిసిపాలిటీ కార్యాలయం వద్దకు 108 రాగానే అంబులెన్స్ వాహనం ఎదురుగా వచ్చిందని ఆపశకుణంగా భావించిన కూటమి నేతలు అంబులెన్సు వాహనానికి దారి వదలకుండా వెనక్కి పంపించారు. టిడిపి శ్రేణులు, షాజహాన్ బాషా అనుచర వర్గం అంబులెన్స్ వాహనం దారి ఇవ్వకుండా ఇటు దారి లేదంటూ, అటువైపు ఆర్టీసీ బస్టాండ్ మీదుగా వెళ్లాలని సూచించారు. చేసేది లేక అంబులెన్స్ వాహనం అక్కడి నుంచి వెనుతిరిగి టౌన్ బ్యాంక్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది.

## పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి విజయం ఖాయం

### – వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి



మదనపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో మరో సారి వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి విజయం ఖాయమని మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తంబళ్లపల్లి ఆర్.ఓ కార్యాలయం నందు ద్వారకనాథ్ రెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయనను తట్టి శ్రీనివాసులురెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిది ప్రత్యేక ముద్ర అన్నారు.గత ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గంలో జరగని అభివృద్ధిని కేవలం ఐదు సంవత్సరాలలో ఆయన చేసి చూపించారని కొనియాడారు. ముఖ్యంగా దక్షిణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన మల్లయ్యకొండలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోతుం దన్నారు. కొండ కింద నుండి పైవరకు రోడ్డు నిర్మాణం, కొండపై మౌలిక సదుపాయాలు కల్పనకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించిన గొప్ప నాయకుడు ద్వారకనాథరెడ్డి అని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మరోసారి ఆయనను, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమ సారథిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

### డాక్టర్ ఇసి దినేష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: జగన్ పాలన సంక్షేమ పాలన అని, ఆయన సంక్షేమ సారధి అని మరోసారి జగన్మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రి చేసుకుందాం అని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి,మాజీ శాసన మండలి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి లు అన్నారు.వేముల మండలం లోని దుగ్గన్నగారిపల్లి,అమ్మయ్యగారిపల్లి గ్రామాలలో ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి దినేష్ రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి లు ఎన్నికల ప్రచారాన్ని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకటబయపురెడ్డి, కడప జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి, పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ, యువనాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డితో కలిసి శుక్రవారం సాయంకాలం ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నిరంతరం కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అడుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిని వివరించారు.పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డిని,కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహరెడ్డి, చల్లా వెంకటనారాయణ, సర్పంచ్‌లు చెన్నారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు,ఎంపీటీసీ లక్ష్మీదేవి, బాబ్ జాన్,మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వేమనారాయణ రెడ్డి,సాగర్ రెడ్డి, సర్పంచ్‌లు, నాగప్పా, గంగరాజు,మాజీ సొసైటీ అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, బస్ సుబ్బారెడ్డి, విశ్వం, యువనాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, హేమాద్రిరెడ్డి, చల్లా సునీల్కుమార్, బ్రహ్మంరెడ్డి, లక్ష్మణ, శ్రీధర్, రములయ్య,కోఆప్షన్ మండి మా పీరా, సాహెయిల్, జిలాన్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రచారంలో వేగం పెంచిన నిస్సార్ అహమ్మద్

### – ప్రజల నుండి అనూహ్య స్పందన





మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో వివిధ వార్డులలో వార్డుల్లో ఎన్నికల ప్రచారం కోలాహలంగా కొనసాగుతోంది. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మదును గెలిపించాలని కోరుతూ ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ మనుజారెడ్డి, కౌన్సిలర్ భాను, రహీం, చరణ్, జేసీయస్ మండల ఇంచార్జ్ మదనపల్లి అనంత మునిశేఖర్, ప్రజా ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ మెంబర్లు, కార్యకర్తలు సార్వత్రిక ఎన్నికల వేళ మదనపల్లె పురపాలక సంఘ పరిధిలో గల 3,4,5వ వార్డుల్లో ప్రతి గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంఎల్ఏ అభ్యర్థి నిస్సార్ అహమ్మదును, పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అఖండ మెజారితో గెలిపించాలని కోరారు. అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఆటో డ్రైవింగ్ చేసి ప్రజల మద్దతును అందించాలని విన్న వించారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో జగనన్న పాలనకు అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## గ్రామాలను అభివృద్ధి చేస్తా

### వైఎస్సార్ పార్టీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్

నిమ్మనపల్లె మేజర్ న్యూస్ తాను ఎమ్మెల్యే అయిన వెంటనే గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వైఎస్సార్ పార్టీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ హామీనిచ్చారు. శుక్రవారం నిమ్మనపల్లె మండలంలోని రాచవేటివారిపల్లె నందు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక సమస్యలు, మౌలిక వసతులపై నిస్సార్ అహ్మద్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మధు, ఎంపీటీసీ నరసింహులు, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరచిన పోలీసులకు అవార్డులు

### జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్



కడప క్రైం మేజర్ న్యూస్: పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో బాగంగా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నలుగురు సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల నేపథ్యంలో పి.పి కుంట చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో బొలెరో క్యాంపర్ వాహనం లో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమం గా తరలిస్తున్న రూ. 5.07 కోట్ల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన బి. కోడూరు హెడ్ కానిస్టేబుల్ (హెచ్.సి 702) పి.పి యాదవ్, బద్వేలు రూరల్ కానిస్టేబుల్ పి. సిద్ధారెడ్డిలను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచా రన్నారు. ఆర్.కె వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వాహన తనిఖీ ల్లో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 12,39,430 నగదు ను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర వహించిన హెూం గార్డ్ కె. కృష్ణయ్య (హెచ్ జి 596)ను ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినం దించారు. అప్రమత్తతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయ కంగా నిలిచారన్నారు. నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేశారు. ఇటీవల చిన్న చౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచర్ ను అరెస్టు చేసి 35 గ్రాముల బంగారు చైన్ ను స్వాధీనం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ పి.వి శ్రీనివాసులు (పీసీ 1640)ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది ముమ్మందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఎస్పి ఆకాంక్షించారు

## ఎన్ని అవరోధాలు ఎదురైన న్యాయపోరాటం చేస్తూనే ఉంటా

### డాక్టర్ వైయస్ సునీతా రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఐదు సంవత్సరాలుగా వైఎస్ వివే కానంద రెడ్డి కేసులో న్యాయపోరాటం చేస్తూనే ఉన్నానని ఇంతవరకు తనకు ఎటువంటి న్యాయం జరగలేదని డాక్టర్ వైయస్ సునీతా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం ఆమె కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో నేను బయటికి వచ్చి మాట్లాడినది ఐదుసార్లు కంటే తక్కువ. తన తండ్రి వివేకానంద రెడ్డిని ఎవరు ఎంత అవమానించారో మీ అందరికీ తెలుసు కానీ నేనెప్పుడూ నోరు మెదపలేదని అన్నారు. ఇప్పుడు న్యాయం కావాలంటూ నేను ప్రజల ముం దరికి వచ్చేసరికి వణుకు పుట్టి కోర్టుకు వెళ్లి అవరోధాలు కల్పిస్తున్నారని అన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైన న్యాయ పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో కనీసం ప్రశాంతంగా ప్రజలకు తమ గోడు ప్రజల కు వినిపించే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తు న్నారన్నారు. కడప కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్తానని ఆమె అన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలు మాత్రమే వివేకానంద రెడ్డి హత్య గురించి మాట్లాడకూడదని కోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. ఈ విషయమై తప్పకుండా న్యాయపోరాటం చేస్తానని ఆమె అన్నారు.

## సేవలందించడంలో పోటీ తత్వం ఉండాలి

(సంబేపల్లి మేజర్ న్యూస్): వివిధ ఆరోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చేవారికి మెరుగైన సేవలు అందించి ఇతర ఆరోగ్య కేంద్రాలకు పోటీగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య సూచించారు. శుక్రవా రం సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన ఓపి రిజిస్టర్ ప్రసవాల గది ఔషధాల గది , వార్డు, ప్రయోగ శాల వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రులలో ప్రస్తుతం మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించబడ్డాయని తద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి సంవత్సరం ఆరోగ్య కేంద్రాలను కేంద్ర బృందాలు తనిఖీ చేసి అద్భుత పనితీరు కనబరిచిన ఆరోగ్య కేంద్రాలకు ఉత్తమ ఆసుపత్రులుగా అవార్డు ఇవ్వడం సిబ్బందికి తెలియంది కాదన్నారు. కార్యక్రమం లో వైద్యులు మధుసూదన్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్,సబ్ యూనిట్ అధికారులు జయ రామయ్య, ప్రసాద్ కుటుంబ ఆరోగ్య సమన్వయ కర్త రవిశంకర్ రాజేశ్వరి, అనసూయమ్మ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి రోశన్న గెలుపు కోసం కృషి చేద్దాం...!



బద్వేలు మేజర్ న్యూస్: బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన కొజ్జా రోషన్నను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కమలం గుర్తుపై పోటీ చేస్తున్న ఆయనకు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యానగర్‌లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం బిజెపి జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డితో కలసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో టిడిపి నియోజవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి మాట్లాడుతూ నియంతృత్వ వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు సార్వత్రిక ఎన్నికల బరిలో టిడిపి జనసేన బిజెపిలో కూటమిగా ఏర్పడ్డాయని బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన బోజ్జా రోషన్న గెలుపు కోసం సమిష్టి కృషితో తాము ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు సంక్షేమం పేరుతో బట్టన్లు నొక్కామని గర్వంగా చెప్పుకుంటున్న వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని పీక నొక్కి అభివృద్ధి నిరోధక పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని ఎద్దేవా చేశారు. సంక్షేమ ముసుగులో జగన్ చెప్పే కల్ల బొల్లి కబుర్లకు ప్రజలు మోసపోకూడదని ఆయన సూచించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఈడీ కేసులలో నిందితుడిగా ఉన్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావడం స్థానిక ప్రజల దురదృష్టమని అవినీతిని సహించని బిజెపి జగన్ నియంతృత్వ పోకడలను గుర్తించి అతని పాల నుండి విముక్తి కలిగించేందుకు కూటమిగా ఎన్నికల బరిలో నిలిచిందని చెప్పారు టిడిపి నాయకుడు సింగసాని విజయకుమార్ (బుజ్జి) మాట్లాడుతూ దౌర్జన్యాలకు భూకబ్జాలకు అలవాటు పడిన స్థానిక వైసిపి నాయకులు తమ అధినేతను ఆదర్శంగా తీసుకున్నారని అక్రమ పద్ధతులలో పేదల కడుపు కొట్టి జేబులు నింపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప పార్లమెంట్ ఇన్చార్జి బొమ్మన సుబ్బరాయుడు టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి జనసేన మండల నాయకులు తరుణ్ జనసేన నాయకులు సాయి అనిల్‌కుమార్ వెంకటసుబ్బయ్య సుధీర్ శివప్రసాద్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపిలో 50 కుటుంబాలు చేరిక



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని నందిమండలం గ్రామంలో 50 కుటుంబాల వారు శుక్రవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి ఆయన సోదరుడు పుత్త లక్ష్మిరెడ్డి ల ఆధ్వర్యంలో పంగా చంద్రశేఖర్, చావలి బాలగంగాధర్, చావలి కొండయ్య, దాసరి శ్రీనివాసులు, నంది మండలం ఆదినారాయణ, కొండయ్య తదితర కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎన్నికల అబ్జర్వర్ రమేష్ భారతి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: మే 13న జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి అందరూ పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ రమేష్ భారతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పులివెందులలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్, పలువురు అధికారులతో ఆయన ఆర్డిఓ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు పులివెందుల అసెంబ్లీ, కడప పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై తీసుకున్న చర్య లను ఆయన టర్నింగ్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ప్రలోభాలు లేకుండా చూడాలని, ఒకవేళ ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. ఎన్నికలలో ఎన్నికల నిబంధన మేరకు నడుచుకోవాలని ఎవరైనా ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశు, అధికారులు ఉన్నారు.

## సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపిని గెలిపించండి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ పేట ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుని కుమార్తెలు డాక్టర్ సాహితీ రెడ్డి, డాక్టర్ మేఘనా రెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఇంటిలోని మహిళలతో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం తీసుకు వస్తున్న పథకాల గురించి వివరిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు గురించి వివరిస్తు న్నారు. కచ్చితంగా తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని మహిళల కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లో నెరవేర్చి తిరుగుతారని పేర్కొంటున్నారు. తప్పకుండా తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్‌రెడ్డిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాసిం వల్లి, లక్ష్మీదేవి, పీరమ్మ, రమీజా పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తాం

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో వచ్చే అసెంబ్లీ,ఎంపీ ఎన్నికల్లో విజయ డంకా మోగిస్తామని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పగిడాల, దద్దనాల కూలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు వరద రాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డిలకు స్వాగతం పలికారు వారిని పూల మాలలతో ముంచెత్తారు. ఎంతో ఉత్సాహంగా ఈ ప్రచార కార్య క్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు ప్రజలు మహిళలు రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయని ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు తెలిపారు. ప్రజలకు చంద్రబాబు నాయుడు, వరద రాజుల రెడ్డితోనే మేలు జరుగుతుందన్నారు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వరరెడ్డి, కొర్ర పాడు రామ చంద్ర రెడ్డి, మండల టిడిపి నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి, కానాల శ్రీకాంత్ రెడ్డి, దేవరాజ్, ఈదుల మల్లికార్జునరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కొట్టాల జగన్ మోహన్ రెడ్డి ఖాదర్ బాషా పాల్గొన్నారు

## 80 కుటుంబాలు వైకాపా నుంచి తెదేపాలో చేరిక



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలంలోని సుంకే సుల రావుల పల్లె గ్రామాలకు చెం దిన 80 కుటుంబాలు శుక్రవారం వైకాపా నుంచి తెలుగు దేశం పార్టీ లో చేరాయి. ఖాజీపేట మండలం సుంకేసుల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గంగిరెడ్డి కృష్ణ చైతన్య రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జగదీష్ రెడ్డి, గంగిరెడ్డి సుబ్బిరెడ్డి, మురళి, చంద్ర శేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, అమర్ తదితర 60 కుటుంబాలు రావులపల్లెకి చెందిన జీ వీ మహేశ్వర్ రెడ్డి, పోలు సుబ్బరామిరెడ్డి, కృష్ణారెడ్డి, సిరంగి ప్రసాద్‌రెడ్డితో పాటు హరిజనవాడకు చెందిన 15 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని నాకోసం కష్టపడితే నేను కూడా మీ కోసం కష్టపడి అందరికీ న్యాయం చేస్తా నని నన్ను నమ్మిన కార్యకర్తలకు అండగా ఉంటానని, అన్నివేళలా అండగా ఉంటూ సహాయపడతానని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల సమన్వయకర్త వెంకటస్వామి, గంగవరం ఆది నారాయణ రెడ్డి (బాబు) ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, నంద్యాల సుబ్బయ్య, వీరయ్య గోవింద్ సుబ్బయ్య సీనియర్ తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



కలసపాడు మేజర్ న్యూస్: బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలోని మం డల పరిధిలోగల తంభళ్ల పల్లె గ్రామము శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అనేక సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషికి మనందరం కలిసి మన పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి ప్రతి ఒక్కరి ఓటును పార్టీ గుర్తుపై ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జిల్లాలోని అత్యధిక మెజార్టీగా గెలిపించిన నియోజకవర్గంగా బద్వేలు పేరు స్థిరంగా నిలిచిపోవాలని అందుకు మహిళలు పురుషులు యువత ఉద్యోగులు ప్రజా ప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో మన ఎమ్మెల్యే సుధా, ఎంపీ అవినాష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించా ల్సిందిగా ఆయన కోరారు, కార్యక్రమంలో బద్వేల్ యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణా రెడ్డి మండల అధ్యక్షులు సగిలి సుదర్శనం జడ్పిటిసి అంకన్న గారికి గురువు రెడ్డ మండల అధ్యక్షులు నిర్మలా నారాయణ జె ఎస్ ఎస్ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జెట్టి బోయిన సింగరయ్య అంకిరెడ్డి ఎగువ తమలపల్లె సర్పంచ్ సంజయ్ రాజు ప్రభాకర్ కలసపాడు ఉప సర్పంచ్ వీరారెడ్డి యూత్ కన్వీనర్ ఖాతాసుబ్బారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇంజనీర్ కొండారెడ్డి మండల వైసీపీ నాయకులు యువకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు మండల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు

## జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం



కాశినాయన మేజర్ న్యూస్ : గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించిన వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి,బిజెపి కాశినాయన మండల అధ్యక్షుడు బుసిరెడ్డి నారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బిజెపి, టీడీపీ ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి మండలంలోని కొండ్రాజుపల్లె పంచాయతీ కె.న్ కొట్టాల గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజలు ఆదరించి కమలం గుర్తు పై ఓటు వేసి బొజ్జ రోశన్నను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి చేసింది శూన్య మని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి భయ భ్రాంతులకు గురి చేసే వారు అని తెలిపారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బిజీవేముల నారాయణ రెడ్డి, టీడీపీ యూనిట్ ఇంఛార్జి లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

## రాజంపేటలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటాం

## జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మలిశెట్టి వెంకటరమణ



రాజంపేట మేజర్‌న్యూస్: సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ అని రాజంపేట జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలనకు చమర గీతం పాడి రానున్న ఎన్నికల్లో ప్రజా పాలనను అందించేందుకు జనసేన, బిజెపి, టిడిపి కూటమిగా ఏర్పడి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపు కోసం శక్తి వాంఛన లేకుండా కృషి చేస్తామన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన రాజంపేట అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని జన సైనికులకు పిలుపునిచ్చారు. అనంతరం సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందన్నారు. రాజంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమన్నారు. బిజెపి, జనసేన టిడిపి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామన్నారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి మలిశెట్టి వెంకటరమణ చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అంతకుమునుపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యంకు బాణసంచా పేల్చుతూ, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు గన్నేసుబ్బనర్సయ్య, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటల రామయ్య, జనసేన పార్టీ లీగల్ సేల్ కత్తి సుబ్బరాయుడు, భాస్కర్ పంతులు, లక్ష్మీనారాయణ, మనీ, జయరామయ్య,గోపి,చౌడయ్య, ఆచారి, గోపాల్, జనసేన వీర మహిళలు శిరీష, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు మున్సిపాలిటీలో యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి విస్తృత ప్రచారం

## బద్వేలు మున్సిపాలిటీలో ప్రజలతో మాటమంతి



బద్వేలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచార భాగంగా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మకు. ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దూసుకుపోతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రజలతో మమైకమవుతు గత ఐదేళ్ళ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బద్వేలు మున్సిపాలిటీలో రాజు గారివీధి, పప్పుల వీధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తూ, అందరిని ఆప్యాయంగా పలకరిస్తున్న బద్వేలు యువనాయకులు దేవసాని ఆదిత్యరెడ్డికి స్థానిక నాయకులు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనతో ఎన్నో సంక్షేమ పథకాలను పొందాం మరెన్నో అభివృద్ధి పనులకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మళ్లీ ఇటువంటి సంక్షేమ పాలన కావాలన్నా అవ్వాతాతలకు కాలు కదపకుండా ఇంటి వద్దే పింఛన్ అందాలన్నా అది మీచేతుల్లో చేతల్లోనే ఉంది మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైయస్ జగన్ నాయకత్వాన్ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి సామాజిక భద్రత, బరోసా సంక్షేమానికి, స్వావలంబనకు పెద్దపీట, సమసమాజ స్థాపన చేస్తూ అన్ని వర్గాల ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ పాలన పరిపాలిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ మునయ్య,ఏరియా కౌన్సిలర్ అనిల్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కేశవరెడ్డి, కౌన్సిలర్ బాబు, కౌన్సిలర్ సింగసానిశివయ్య, మౌలాలి, పార్టీ అధికార ప్రతినిధి సింగనమల వెంకటేశ్వర్లు,దాసరి శీను, సాంబశివారెడ్డి, బాలాజీ శీను, బిజ్జం రమణ, కౌన్సిలర్ఆవుల శ్రీనివాసులు, ప్రసాదు, రమణారెడ్డి, తిరుపతిరేడ్డి, రుద్రవరం రాము, హుస్సేన్ పీరా,జిల్లా విభజన విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విభజన విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, సర్పంచ్ వేణు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ నామినేషన్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా ఆరవ శ్రీధర్ శుక్రవారం ఆర్‌వో లీలారాణి వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన కార్యాలయం నుండి భారీ ర్యాలీగా ఆరో కార్యాలయనికి చేరుకొని రూపానంద రెడ్డి నేతృత్వంలో నామినేషన్ను వేశారు. ఈ కార్యక్రమానికి మాజీ టిడిపి ఇన్చార్జి విశ్వనాథ నాయుడు, నాగేంద్ర తో పాటు బిజెపి తెలుగుదేశం జనసేన కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత టిడిపి ఇన్చార్జ్ రూప నంద రెడ్డి మాట్లాడుతూ ఒక్క సారి అభివృద్ధి వైపు ప్రజలు చూసి అవకాశం ఇస్తే రైల్వే కోడూరును అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతామని రూపానంద రెడ్డి అన్నారు ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని వారు పేర్కొన్నారు.

# చంద్రబాబు విజన్‌పై నమ్మకంతోనే టిడిపిలో చేరాం పగిడాల దస్తగిరి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : వరద నాయకత్వం, చంద్రబాబు విజన్ పట్ల నమ్మకంతోనే టిడిపిలో చేరామని పగిడాల దస్తగిరి మౌలాలి తెలిపారు. శుక్రవారం వారు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైసిపి పార్టీకి స్వస్తి పలికి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని వరదరాజులరెడ్డి తెలుగుదేశం పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు వరదరాజులరెడ్డి ని ఘనంగా సన్మానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే కూటమే అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వటపత్ర శాయి అలంకారంలో శ్రీరామచంద్ర చిద్విలాసం

మొదటి పేజీ తరువాయి







భక్తులకు అభయమిస్తు కనువిందు చేస్తున్నారు. ఎల్లవేళలా భక్తుల కష్టాలను కడతేర్చేందుకు వటపత్ర శాయి అలంకారంలో వస్తున్నానని చెప్పే సందేశమే ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నాడు. వటపత్ర శాయి అలంకారం గురించి అన్నమయ్య తన కీర్తనల్లో అభివర్ణించాడు.

# జయన్నకు జేజేలు

మొదటి పేజీ తరువాయి





సత్తా నిరూపిద్దాం ఆవేశ పడద్దని కార్యకర్తలకు నచ్చ చెప్పారు. దీంతో వేలాది మంది కార్యకర్తలు జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మిన్నకుండ పోవడంతో సమస్య సద్దుమణిగింది.

**దాసరిపల్లి కల్పనకు నో ఎంట్రీ**

నామినేషన్ వేయడానికి తన భర్త జయచంద్ర రెడ్డి తో పాటు కల్పన కార్యాలయంలోకి వచ్చారు. అయితే పోలీసులు ఒక అభ్యర్థి నామినేషన్ పూర్తయిన తర్వాత లోపలికి రావాలని తిరిగి వెళ్లాలని కల్పనకు సూచించారు. నేను లోపలికి వెళ్లడం లేదు కార్యాలయం బయట ఉండి తరువాత వెళ్తాను ఆరు బయట తీవ్రమైన ఎండ వేడిగా ఉంది అని చెప్పిన ఆ పోలీసు మనసు కరగ లేదు. కల్పన కార్యాలయం బయటకు వెళ్లేంతవరకు ససేమిరా ఒప్పుకోలేదు. విధి లేని పరిస్థితుల్లో కల్పన కార్యాలయం బయట మండుటెండలో వేచి ఉండక తప్పలేదు. ఓ మహిళ అభ్యర్థి అనే కనికరం కూడా లేకుండా పోలీసు చేసిన ఆంక్షల పై సర్వత్ర విమర్శలు ఎదురయ్యాయి. మొత్తానికి మొత్తానికి తంబాలపల్లి లో టిడిపి అభ్యర్థి నామినేషన్ సూపర్ హిట్ అయింది.

## కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



వేంపల్లె మేజర్ న్యూస్: కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వీరన్నగట్టుపల్లి ఇంటింటికీ వెళ్లి ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. టిడిపి అధినేత చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిలకు తమ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనను మళ్ళీ తెచ్చుకుందాం

### సికే దీన్నే జడ్పిటీసి నరేన్ రెడ్డి



మేజర్ న్యూస్ చెన్నూరు :జగనన్న సంక్షేమ పాలనను మళ్ళీ అధికారం లోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు సికే దీన్నే జడ్పిటిసి నరేన్ రామాంజుల రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. చెన్నూరు గ్రామ పంచాయతీలోని మైనారిటీ కాలనీలలో శుక్రవారం వైసీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి అవినాష్ రెడ్డికి మద్దతుగా ఇంటిం టికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ వైసీపీ ప్రభుత్వ పాలనను తెచ్చుకుందామని జగన్మోహన్ రెడ్డి సీయం అయితేనే కుల మతాలకు అతీతంగా సంక్షేమం అమలు అవుతుందని ఆలా కావాలంటే వైఎస్ అర్సీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయ కులు గణేష్ రెడ్డి, అర్‌విఎస్ అర్,వైస్ ఎంపిపి అర్‌ఎస్‌అర్ చిన్నా, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, దిలీప్ రెడ్డి,అల్లీ శ్రీరామమూర్తి, మైనార్టీ నాయకులు అన్వర్,అబ్దుల్ రబ్, మునీర్ అహ్మద్, జుమన్,షాభాజ్,హస్రత్, వారిష్,సాదిక్, శ్రీలక్ష్మి,నాయకులు నాగిరెడ్డి,రఘురామి రెడ్డి,తుంగ చంద్రాయాదవ్, ఎర్రసాని మోహన్ రెడ్డి, సొంట్టం నారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నిత్యపూజయ్య, రవీంద్ర రెడ్డి, శ్రీనివాసరాజు, నిరంజన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ప్రదీప్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, చంద్ర, కిరణ్, కిట్టు, అన్నమయ్య పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా

## మాదిని భాస్కర్ నామినేషన్ దాఖలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా మాదిని భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నందు ఆర్డీఓ హరిప్రసాదుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మాదిని భాస్కర్ మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఇక్కడ ప్రజల దశాబ్దాల కల అయిన మదనపల్లెను జిల్లా చేయడానికి, అనీబీసెంట్ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ ఏర్పాటు, పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటానన్నారు. మదనపల్లెని అన్ని విధాలా అభివృద్ధి చేసి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొస్తానన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## షాజహాన్ బాషాకు బీసీలు అండగా నిలవాలి

### - నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు మదనపల్లి నియోజకవర్గంలోని బీసీలు అండగా నిలిచి గెలిపించాలని నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య కోరారు.గురువారం రాత్రి నిమ్మనపల్లి మండలం,తవళం పంచాయతీ కస్బా నందు మాజీ మండల అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో జరిగిన జయహో బిసి కార్యక్రమానికి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ బిసిలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ టిడిపి అన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిసిలంతా ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకి,ఎంపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలకు అండగా నిలిచి గెలిపిస్తే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉండటంతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.కావున బిసిలకు మంచి జరగాలంటే చంద్రబాబు సియం కావాలి ఎన్డిఏ అధికారం లోకి రావాలన్నారు. బిసిలకు పూర్వ పరిస్థితి రావాలంటే టిడిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సాధికార రాష్ట్ర కమిటి మెంబర్ ముదిమడుగు రామ్మూర్తి,నాగయ్య ముఖ్య అతిథిగా తవళం మాజీ జడ్పిటీసి రెడ్డెప్ప,బిసి సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,మాజీ కౌన్సిలర్ అంబంటి చలపతి,గోపాల్ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీని గెలిపిస్తేనే అభివృద్ధి



వేంపల్లె మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని వైఎస్ ఆర్సిపి నాయకులు ఈసీ దినేష్ రెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు రవికుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగూరు గ్రామంలో స్థానిక వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లకు రెండు ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాయని.. వివక్ష లేకుండా అన్ని గ్రామాల్లో అభివృద్ధిని చేశామని చెప్పారు. సంక్షేమం అభివృద్ధిని కొనసాగించేందుకు మరోమారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ ఆర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, సర్పంచ్ జగన్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను వంచిస్తున్న రాజకీయ పార్టీలు

### బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : బిసి హక్కుల పోరాట సమితి అజెండాను ఏ పార్టీ ఆమోదిస్తే ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని, అయోధ్యనగర్, శ్రీరామ కళ్యాణ మండపం నందు బిసి హక్కుల పోరాట సమితి బిసిల ఆత్మీయ సమావేశం జరిగింది.అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పెద్ద సంఖ్యలో బిసిలు హాజరై రాజశేఖర్‌కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ బిసిల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి, పేదలకు అండగా నిలిచి రాజ్యాధికారం కోసం పోరాడు తున్న బోడెం రాజశేఖరకు అందరు మద్దతు తెలపాలని కోరారు. బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేరు చెప్పుకొని గద్దెను ఎక్కుతున్న పార్టీలు బిసి ఓట్లు దండుకొని అధికారానికి దూరంగా ఉంచు తున్నారని ఆరోపించారు. బిసిల ఓట్లు కోసం ఉచిత పథకాలను ఎరగా వేస్తూ వంచనకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. పార్లమెంట్ పరిధిలో ఎవరు గెలవాలన్న రాజశేఖర్ మద్దతు ఉండాల్సిందేనన్నారు.కార్యక్రమంలో నాయకులు నాగినేని గోవిందు, రామ లింగయ్య, కొత్తూరు చినరెడ్డి, పారేసి రాజగోపాల్, వెంకటేష్ యాదవ్,శేఖర్ నాయుడు, సతీష్, బండి రామచంద్ర, రమణ, ఖాదర్ వలీ, ఖరమత్ బాషా, రామకృష్ణ స్వామి, మేకల లక్ష్మీనారా యణ, పారేశి ప్రసాద్, పిల్లిఅశోక్, నగేష్, మేకల రాజ కుమార్, మనోహర్, అమనుల్లా, వెంకటేష్, చంద్ర, శ్రీనివాసులు, మోహనలు పాల్గొన్నారు.

## నంద్యాల కుటుంబీకుల రక్తంలోనే ప్రజాసేవ ఉంది

### మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి



ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో నీటి సౌకర్యం కల్పించామని ఎమ్మెల్యే రాచమల్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, ఆ పథకం కోసం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కలసి ప్రపోజల్ పెట్టారని దాని ఫలితం ఇప్పుడు కేంద్రం ఆమోదం తెలిపిందని,అమృత్ పథకం కింద కేంద్రం ఇచ్చిన నిధులు కొంత ఖర్చు పెట్టి కొంత దాచుకుని అవి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు అని, తానేదో సాధించానని రాచమల్లు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి అన్నారు. ప్రజాసేవ నంద్యాల కుటుంబీకుల రక్తంలో ఉందని, ఆ విధంగా తన సోదరుడు, ప్రస్తుత తెలుగు దేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి తీర్చిదిద్దారన్నారు. పంచాయతీ నిధులు జగన్ దిగమింగ డంతో ప్రొద్దుటూరు నియోజక వర్గంలో నీ ప్రతి గ్రామ పంచాయతీ నిధుల లేమితో అల్లాడుతున్నాయని, కనీసం స్వీపర్‌కు చెల్లించేందుకు, వీధి కొలాయిలు బాగు చేసెందుకు కూడా నిధులు లేవన్నారు. ఇంత దౌర్భాగ్య ప్రభుత్వం ఎప్పుడూ లేదని అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో దోమలు లేకుండా చేస్తానని చెప్పిన రాచమల్లు వాటిని నాలుగు రెట్లు పెరిగేలా పట్టణాన్ని మురికి కూపంగా చేశారు అన్నారు.రాష్ట్రంలో దోపిడీ ద్వారా అత్యధిక కలెక్షన్లను చేసుకుంది జగన్ మోహన్ రెడ్డి అయితే మిగతా 150 మంది ఎమ్మెల్యే లలో అత్యంత అవినీతి పరుడు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రజలకు సహాయం చేసేందుకు నేను,నా కుమారులు నంద్యాల రవీంద్ర నాథ్ రెడ్డి,నంద్యాల గోవర్ధన్ రెడ్డి అర్ధరాత్రి కోరినా సిద్ధంగా ఉన్నామని అన్నారు.మా అన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి మా కుటుంబానికి సేవ చేయడం నేర్పించారు అని, మేమంతా ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో పాల్గొంటామని, మా అన్న వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరు లో ఆయన భారీ మెజారిటీతో గెలుస్తారు అని అన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.డి విజయజ్యోతి



బద్వేలు మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.డి. విజయజ్యోతి అన్నారు. శుక్రవారం బద్వేలు మున్సి పాలి టీ హెచ్పిపి పెట్రోల్ బంక్ సిద్ధవటం రోడ్డు పోరుమామిళ్ల రోడ్డు నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ రూపొం దించిన తొమ్మిది పథకాలను ప్రజలకు వివరిస్తూ ఒక్కసారి తనకు అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక పేదోళ్ల ఆదాయాన్ని కోల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని ఆరోపించారు. పేదలు దళిత మైనార్టీల అభివృద్ధి కాంగ్రె స్తోనే సాధ్యమని దేశానికి సుస్థిర ప్రభుత్వాలను అందించి దేశ అభివృద్ధికి దేశ రక్షణకు ప్రజా సంక్షేమానికి సాహూసపేతమైన నిర్ణయలు తీసుకుందన్నారు కౌలుదారులకు రక్షణ చట్టం ద్వారా రైతు కూలీలు వారు పండించే భూము లకు వారినే యాజమాన్నులుగా చేసిన ఘనత కాంగ్రెస్‌కే తొక్కుతుందన్నారు బ్యాంకులో జాతీయ ద్వారా ఒకప్పుడు సంపన్నులకే అందుబాటులో ఉన్న బ్యాంకు సేవలను పేదవారికి అందుబాటులోకి తెచ్చిందన్నారు అనేక ప్రైవేట్ కంపెనీలను జాతీయకరణ చేసి పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచి ఉద్యోగాలు కల్పించి దేశాభివృద్ధికి బాటలు వేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె అన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని దళితులకు మైనార్టీలకు బడుగు బలహీనవర్గాలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కడప పార్లమెంటు అభ్యర్థిగా వైఎస్ షర్మిలారెడ్డిని బద్వేలు నియోజవర్గ అభ్యర్థిగా నన్ను గెలిపిం చాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ సిపిఐ పట్టణ అధ్యక్షుడు బాలు గోపవరం అధ్యక్షుడు పెంచలయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అచ్యుత్ రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి జకరయ్య సాంబయ్య సిపిఐ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
20 శనివారం, ఏప్రిల్ 2024

# వైయస్ జగన్ సీఎం అయితేనే మళ్లీ సంక్షేమ పథకాలు



కడప సిటి, మేజర్‌న్యూస్: నగరంలోని 44 వ డివిజన్ నభీకోటలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెజె రెడ్డి, కార్పొరేటర్ వెల్లాల రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటికి తిరిగి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ రామ చంద్రా రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మసీమబాబులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిఎం అయితేనే మళ్ళీ సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయని చెప్పారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు మాయ మాటలతో ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా, ఎంపి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందులో వైకాపా నాయకులు అల్లా బకాష్, చల్లా రాజశేఖర్, రెడ్డి, ప్రసాద్, బాలస్వామి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రాజు కన్వెన్షన్ హాల్ నందు శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి కార్యాలయం రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమం శనివారం 9 గంటలకు రాజు కన్వెన్షన్ హాల్ నందు సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# ఏపీలో ఎన్డీఏ కూటమిదే అధికారం

## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషాలను గెలిపించండి బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో వచ్చే నెలలో జరుగబోవు ఎన్నికలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించి అధికారం చేపట్టబోతున్నట్లు బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో నీరుగట్టువారిపల్లెలోని తన నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో వైకాపా మంత్రులు, నాయకులు చేసిన నిర్వాకం ప్రజలందరికీ తెలుసునన్నారు.వైఎస్సార్సీపీ విముక్త ఏపీ కోసమే బీజేపీ, టిడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయన్నారు.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఏపీ అభివృద్ధికి కేంద్రంలోని భాజపా ఎంతో సహకారం అందించిందన్నారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వైకాపా ప్రభుత్వం పక్కదారి పట్టించిందని విమర్శించారు.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాల్లో ఓ ఆణిముత్యం లాంటి వ్యక్తి అని,ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. విలువలు, విశ్వసనీయతకు మారుపేరు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని అన్నారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.ప్రస్తుతం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా బరిలో నిలబడ్డారన్నారు.రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషాలను గెలిపించుకుంటేనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు.ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుముట్ల వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లెలో షాజహాన్ భాషాన్ సైకిల్ గుర్తుపైన,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పువ్వు గుర్తుపైన ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని అభ్య ర్థించారు. కావున ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలికిరి జయ కుమార్, నాగరాజు, కొండయ్య, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి

# ఎంపీగా గెలవనున్న మిథున్ రెడ్డి..!



పీలేరు మేజర్‌న్యూస్ : రాజంపేట సెగ్మెంట్ ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి. ముచ్చటగా మూడోసారి గెలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతము ఉన్న 22 వైసిపి ఎంపీలలో మిథున్ రెడ్డి చిన్న వయసు 2014లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి పురందేశ్వరి పై 1,70 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2019లో డీకే సత్యప్రభ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయగా మిథున్ రెడ్డికి 268224 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సెగ్మెం ట్లో రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు, పుంగ నూరు ఈ ఏడు నియోజకవర్గాలలో అభ్యర్థులందరూ గెలిచారు. వీరందరికీ 22 6900 ఓట్ల మెజారిటీ వచ్చింది అయితే ఈ మెజారిటీ కంటే మిథున్ రెడ్డికి 262675 ఓట్ల మెజారిటీ వచ్చింది. 2019లో జరిగిన ఎన్నికలలో టిడిపి వైసిపి లతోపాటు బిజెపి జనసేన కాంగ్రెస్ పార్టీలు పోటీ చేశాయి. 35775 ఓట్లను ఇతర పార్టీలకు చెందిన ఓటర్లను క్రాస్ చేశారు. గత పది సంవత్సరాలుగా ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులతో కలుపుకొని పోతూ అభివృద్ధి పనులు చేస్తూ వచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అతి సన్నిహితంగా ఉన్నారు. 22 ఎంపీలు ఉన్న పార్లమెంటులో ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. మదనపల్లి నుండి తిరుపతి వరకు నాలుగు లైన్ల బైపాస్ రోడ్ నిర్మాణ నిమిత్తం కేంద్ర జాతీయ రహదారి శాఖ మంత్రితో సంప్రదించి సుమారు 7600 కోట్ల రూపాయలను మంజూరు చేయించి జాతీయస్థాయిలో ఏడవ రోడ్డుగా చేయించారు ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి ఈ విషయం పార్లమెంటులో ప్రస్తావనకు కూడా వచ్చింది. రాయచోటి మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయాలను ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ద్వారా మంజూరు చేయించారు. గతంలో సాయి ప్రతాప్ నాలుగు సార్లు ఎంపీగా ఉన్నారు తర్వాత గునిపాటి రామయ్య ఎంపీగా ఉన్నారు వీరందరూ రాజంపేటకు చేసిన అభివృద్ధి శూన్యం ఏడు మంది శాసనసభ్యుల సూచన మేరకు అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేయించారు. మదనపల్లిలో 9 నెలలకు మునుపు మొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లిలోని టిప్పుసుల్తాన్ మైదానంలో జరిగిన సమావేశంలో మిథున్ రెడ్డి విన్నపం మేరకు మదనపల్లిలో ఆరోగ్య శఖ యూనివర్సిటీని మంజూరు చేయించారు. ప్రతి నియోజకవర్గంలో 20 వేల నుండి 30 వేల వరకు ఇంటి పట్టాలు మంజూరు చేయించారు ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్లు సిమెంట్ రోడ్లు, విద్యుత్ దీపాలు, మురికినీటి కాలువలు ఏర్పాటు చేయించారు . ప్రస్తుత ఎన్నికలలోమదనపల్లి అభ్యర్థి షాజహాన్ భాషను తప్పించి నిషార్ అహ్మద్ కు పార్టీ టికెట్టు ఇప్పించారు. ఏడు నియోజకవర్గాలలో మైనారిటీలు 30 శాతం ఉన్నారు ఎక్కువగా పుంగనూరు మదనపల్లి పీలేరు రాయచోటి కోడూరులో ప్రతి ఒక్కరూ జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారైనందున మూడోసారి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ మేధావులు అంచనా వేస్తున్నారు.

# టిడిపి నుంచి వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక



కె.వి పల్లి, మేజర్‌న్యూస్ : పీలేరు నియోజకవర్గ కె.వి పల్లి మండలం గోరంట్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కె.వి పల్లి వైసీపీ ఇన్‌చార్జ్ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం టీడీపీ నుంచి వైసీపిలోకి చేరారు. చేరిన వారిలో పూజారి నాగరాజు, శెట్టిపల్లి వెంకటర మణ, ఆవుల జయరాం, కుంచపు శివ,ఆవుల భాస్కర్, కోటకొండ నాగరాజు,ఆవుల ముని,ముత్యం రెడ్డప్ప దేరంగుల మల్లికార్జున్, గణేష్ సుధాకర్, రవి, రామాంజులు, రామకృష్ణ గోవర్ధన్ రెడ్డి శేఖర్ సహదేవ. వారి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పూజారి నాగరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి నాయకులు సాదరంగా మమ్మల్ని చూస్తున్నారని అన్ని సంక్షేమ పథకాలను అందజేయుటకు సహకరిస్తున్నారని ఏ చిన్న సమస్య వచ్చినా వారి వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నామని . ఇక్కడటిడిపి నాయకులు అంటూ ఎవరూ లేరని వారు తెలిపారు అనంతరం కె.వి.పల్లి మండల ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తాను పీలేరు కేవీ పల్లి మండలాలు ఇన్చార్జిగా ఉన్నానని మా పెదనాన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్న ఎంపీ మిథున్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాలలో తిరిగి వారికి ఇంకా అవసరమైన కనీస సౌకర్యాలను సదుపాయాలను కల్పిస్తున్నానని ఈ మండలంలో భారీ మెజారిటీతో వైసీపీ అభ్యర్థులు మిథున్ రెడ్డి చింతల రామచంద్రారెడ్డి గెలుస్తారని ఆయన తెలిపారు.

# ఆరో రోజు అగ్నిమాపక వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ :మైదుకూరు కేంద్రాధికారి కె.పి వెంకటరమణ ఆధ్వర్యంలో మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నుండి బయలు దేరి నంద్యాల రోడ్డులో గల సామాజిక ఆరోగ్య కేంద్రం (మైదుకూరు గవర్నమెంట్ హాస్పిటల్) నందు చేరుకొని కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా సురక్షితంగా బయటకు రావలెను అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలోనని, రెస్క్యూ మెథడ్స్, అత్యవసర సమయంలో ఊపిరి సరిగ్గా లేనప్పుడు గుండె ఆగినప్పుడు సి.పి.ఆర్ ప్రయోగపూర్వకంగా చేసి సిబ్బందికి అక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడేలా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏ.సయ్యద్ కరిముల్లా, డాక్టర్లు, నర్సులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్వో కార్యాలయ పరిశీలన



మైదుకూరు, మేజర్‌న్యూస్ : శుక్రవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేష్ కుమార్ మీణా మైదుకూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయాన్ని సందర్శించారు. మైదుకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ. చంద్ర మోహన్ తో కలిసి.. ఎన్నికల నిర్వహణ, వ్యయ ఖర్చు సంబందిత అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వై. నరెంద్రనాద్ రెడ్డి, అసిస్టెంట్ వ్యయ అబ్జర్వర్ బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాలకు ప్రయోజనం

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాలకు ప్రయోజనకరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక 37వవార్డు శ్రీరామ్ నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, పబ్బతి నాగరాజు, కురుకుటి ఆంజనేయులు, చిమ్మని శ్రీరాములు, కాటం శివ, వద్ది ఓబులేసు, మార్తల రఘునాధరెడ్డి, వెంకటరామిరెడ్డి, మార్తల శ్రీను, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణ, కుమారి, రాకేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, శ్రీను, బాలు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, జనసేన జిలాన్, బిజెపి శివకళ్యాణి, రెడ్డెమ్మ, రాఘవేంద్ర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు ఫుల్ ..అభివృద్ధి నిల్.. సంక్షోభంలో సంక్షేమం

### ఇది జగన్ సర్కార్ పాలన : నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రామాయణాన్ని కొట్టె, కట్టే, తెచ్చె మూడు ముక్కల్లో చెప్పినట్లు అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం అన్న తీరుగా ఐదేళ్ల కాలంలో జగన్ సర్కార్ పాలన సాగిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1956 నుంచి 2014 వరకు 58 ఏళ్లలో దాదాపు 16 మంది ముఖ్య మంత్రుల పాలన కాలంలో రాష్ట్ర వాటాగా చేసిన అప్పు రూ. లక్ష కోట్లు కాగా 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు చేసిన అదనపు అప్పు రూ. 1.50 లక్షల కోట్లు అన్నారు. అయితే 2019 నుంచి 2024 వరకు ఈ ఐదేళ్ల కాలంలో జగన్ సర్కార్ చేసిన అదనపు అప్పు రూ. 8.50 లక్షల కోట్లు అని మండిపడ్డారు. రూ. 375 కోట్ల కోసం రాజధానిని తాకట్టు పెట్టిందని జగన్ ప్రభుత్వంపై తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని హోల్ సేల్ గా తాకట్టు పెట్టడం తథ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రమని, వ్యవసాయానికి సాగునీటి రంగం గుండెకాయ లాంటిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు బడ్జెట్లో వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట వేసిందన్నారు. కానీ జగన్ ప్రభుత్వం ఈ రెండు రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. అలాగే బడ్జెట్ కేటాయింపులు, వ్యయం గణనీయంగా తగ్గించిందన్నారు. దీంతో సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణ ఖర్చు లేక గేట్లు తెగిపోయి ప్రాజెక్టులు కొట్టుకు పోయాయన్నారు. జగన్ పాలనలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రయాణికులు భూలోకంలో యమలోకం చేస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందంగా తయారైందన్నారు. ప్రజలకు ఇచ్చింది గోరంత, లాక్కున్నది కొండంత అన్నారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఇచ్చింది కేవలం రూ. 189519 కోట్లు, అయితే వివిధ పన్నుల రూపంలో వసూలు చేసింది అక్షరాల రూ. 3 లక్షల కోట్లు అని అన్నారు. కరెంట్ షాక్ కొట్టాలంటే తీగ పట్టుకోవాల్సిన అవసరం లేదని, కరెంట్ బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా వైకాపా పాలన ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించి గద్దె దించడమే పరిష్కారమని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ టికెట్ వస్తుందనే నమ్మకంతోనే నామినేషన్

### సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్



కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: తనకు కాంగ్రెస్ పార్టీ తరపున కడప అసెంబ్లీ టికెట్ ఇస్తుందనే నమ్మకం ఉందని అందులో భాగంగానే శుక్రవారం తాను కడప అసెంబ్లీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశానని ప్రముఖ సంఘసేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. సంఘ సేవకుడిగా ప్రజలకు ఎంతో మేలు చేశానని వారికి కష్టాలు వచ్చినప్పుడు అండగా నిలుచున్నానని చెప్పారు అది గమనించిన కాం గ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీకి మీ లాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులు పనిచేయమని చెప్పారని అప్పటినుండి పార్టీ కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. ఆ నమ్మకంతోనే తనకు టికెట్ వస్తుందనీ ఆశిస్తున్నానని అన్నారు

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



చెన్నూరు, మేజర్ న్యూస్: మండలంలోని రామనపల్లి గ్రామంలోని హరిజనవాడలో కత్తి గురయ్య మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య గ్రామస్తులు సమక్షంలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో గురయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి గురయ్య అంత్యక్రియలు జరుపుటకు సంఘం తరపున రూ. 2 రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య, ఉపాధ్యక్షులు పి. పెంచలయ్య, రామకృష్ణ, సుమన్, పెద్ద సుబ్బారాయుడు, చంటి పాల్గొన్నారు.

## పోరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ మీకు మంచి చేసి ఉంటే, సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగి ఉంటే మమ్మల్ని ఆదరించండని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్ రెడ్డి, గోనా ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ పందిరి సరోజమ్మ ఆధ్వర్యంలో బొల్లవరం లో ఒకటో వార్డు బొల్లవరం బుడ్డాయపల్లి, భాగంగాఎమ్మెల్యే రాచమల్లుకు, ఎంపీ అవినాష్ రెడ్డికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రచారం భాగంగా పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మరియు మాజీ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గోపన పల్లెలో టీడీపీలో చేరిన వైసిపి శ్రేణులు



గాలివీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గోపనపల్లి గ్రామంలో నక్కల వాండ్ల పల్లి మాజీ డీలర్ మిట్టపల్లి వెంకట్రమనా రెడ్డి నివాసంలో గ్రామ వైసీపీ శ్రేణులు రాయచోటి టీడీపీ నియోజక రెడ్డి ఎమ్మేల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డీ సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి సమక్షంలో మాజీ డీలర్ వెంకట్రామా రెడ్డి ఆద్వర్యంలో టీడీపీలో చేరి టీడీపీ కండువా కప్పుకున్నారు. లక్ష్మి ప్రసాద్ రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు దాదాపుగా 15 కుటుంబాలు చేరాయి. చింతల రెడ్డీ ఇరగం రెడ్డీ, జనార్ధన్ రెడ్డీ, రెడ్డెప్ప రెడ్డీ, లోకేశ్వర రెడ్డి ,కొత్తకోట రమణ, నాగరాజ నల్లా బత్తుని బాబు రెడ్డీ, నల్లాబత్తుని ఇరగమ్ రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, పెద్దిరెడ్డి, ముడి మల్లికార్జున నాయుడు, కానాల నారాయణ రెడ్డి మిట్టపల్లి అయ్య భాస్కర రెడ్డి, మిట్టపల్లి ఇరగం రెడ్డి తదితరులు చేరారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

### పట్టించుకొని అధికారులు



వేముల. మేజర్‌న్యూస్: వేముల మండలం గొంది పల్లె గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సిజిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన వెంటేశ్వర స్వామి దేవస్థానములో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దేవాలయానికి సంబంధించిన విగ్రహ ప్రతిష్ట కానీ దేవాలయ ప్రారంభోత్సవం కానీ చేయకూడదని దేవాదాయ శాఖ స్పష్టమైన ఉత్తర్వులను ఇచ్చింది. దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ ఆలయ కమిటీ వారు ఆలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేస్తున్నా ఎన్నికల అధికారులు ఆలయ కమిటీ పై ఎటువంటి చర్యలు తీసుకోపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. విషయం అంతా తెలిసిన అధికారులు నిమ్మకు నీరు ఎక్కినట్లు, పట్టించుకోక పోవడం చుస్తుంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుంది. ఎన్నికల కోడ్ ఉన్నా కూడా అధికారులు ఎందుకు దృష్టి సారించలేదని ఇటువంటి వాటిని కూడా నివారించ లేకుంటే అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాబట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎ.ఓ రవికుమార్‌కు ఆ గ్రామానికి చెందిన దివాకర్ రెడ్డి వినతి పత్రం అందించారు.

## సంపత్ కుమార్‌కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు



కడప సిటి మేజర్‌న్యూస్: జై భీమ్ మాల మహాసేన ద్వారా పల్లె కొండు సంపత్ కుమార్ దళితుల అభ్యున్నతికి దళితుల సమస్యలు పరిష్కరిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు తెలియ పరుస్తున్నారు. ఇంటింటికి అంబేద్కర్ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ చిత్ర పటాలు ప్రతి గృహంలో ఉండాలనే ఆలోచనతో రాజ్యాంగం పుస్తకాలు, అంబేద్కర్ చిత్ర పటాలు పంపిణి చేశారు స్కూల్ లలో కాలేజీ లలో అంబేద్కర్ పై వ్యాస రచన వక్రుత్వ పోటీల ద్వారా అంబేద్కర్ విశిష్టత తెలియజేస్తున్నారు. రాజ్యాంగం హక్కులు వివరిస్తూ ముందజలో ఉన్నందున భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన సహారా చారిటబుల్ ట్రస్ట్ వారు 2024 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డును జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువతకు స్ఫూర్తి రామాయణం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: ఉన్నతమైన, ఉత్తమమైన శీలం, ప్రవర్తన, వికాసం, దిశగా పయనించేటందుకు యువతకు స్ఫూర్తిని ఇవ్వాలంటే వాళ్లకి అందించేందుకు రామాయణ కథ కంటే మంచి నీతి గ్రంథం మరొకటి లేదని మల్లికార్జున రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు- హిందూ ధార్మిక సంస్థలు,తిరుపతి వారి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి వారి శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి "రామాయణము -జాతికి సందేశం" అనే అంశంపై మాట్లాడుతూ రామాయణం ఒక పురాణ కథ కాదని,అది మరే పుస్తకానికి లేనంత ప్రజాభిమానాన్ని పొంది వేలాది సంవత్సరాలుగా హైందవ సమాజంలో సభ్యులందరి పూజలను అందుకుంటూ వస్తున్న మహోత్తర ఇతిహాసమని అన్నారు. ఈ కావ్యంలో ఆదర్శపురుషుడు, ఆదర్శ స్త్రీ, ఆదర్శప్రాయుడైన సోదరుడు, ఆదర్శ మిత్రుడు, ఆదర్శంగా నిలిచే దూత, ఆదర్శప్రాయుడైన పరిపాలకుడు,ఆదర్శ నాయకుడు, ఆదర్శప్రాయమైన సహచర బృందం - వీరందరినీ వాల్మీకి మహర్షి మనకు రామాయణంలో కళ్ళకు కట్టినట్లు వర్ణించి చెప్పాడని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య తప్పుట రామప్రసాద్ రెడ్డి ఒంటిమిట్ట రామాలయం- ప్రాశస్త్యం, గంగనపల్లి వెంకటరమణ హనుమత్ సందేశం, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి రామలక్ష్మణుల భాతృ ప్రేమ, యలమర్తి మధుసూదన శ్రీకృష్ణ లీలలు, కొత్తపల్లి నరసింహులు రామాయణం- రామరాజ్యం లోకా జగన్నాధశాస్త్రి సుందరకాండలపైన ప్రసంగించారు.

## అరాచక పాలన అంతం కావాలంటే టిడిపి రావాలి : షబ్బీర్ హుస్సేన్



మేజర్ న్యూస్ చెన్నూరు : అరాచక పాలన అంతం కావాలంటే తెలుగు దేశం రావాలని టీడీపీ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని చెన్నూరు గ్రామంలోని 66వ బూత్ లో మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కావాలంటే టీడీపీతోనే సాధ్యమని అది చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అవుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ప్రజలను కోరారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు రావాలని సైకిల్ గుర్తుకు మీ ఓటు వేయాలని ప్రతి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గుమళ్ళ మల్లికార్జున రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుల చలపతి, బూత్ కన్వీనర్ యూనివర్స్, జిలాని,యువనాయకుడు నాయకుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ





కడప, మేజర్ న్యూస్ : కడప పట్టణం మరియాపురం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహము నెంబర్ 2 ను ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం మరియాపురం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహము నెంబర్ 2 ను విజిట్ చేయడం జరిగినది. వంటగదులను, వసతి గదులను పరిశీలించడం జరిగినది. మధ్యాహ్న సమయంలో వారికి అందుతున్న భోజనం సదుపాయాలను పరిశీలించడం జరిగినది, పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు, క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలి, చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకుని రావాలి, ఇంస్టాగ్రామ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, భారత రాజ్యాంగము, మానవ అక్రమ రవాణా, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, రిజిస్టర్ లను పరిశీలించడం జరిగినది. పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**అధిక ధరలకు శుద్ధి నీటిని విక్రయిస్తే కట్టిన చర్యలు**
**ప్లాంట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**
**మున్సిపల్ కమీషనర్ వాసు బాబు**
**జిల్లా ఆహార భద్రతా అధికారి డాక్టర్ శమీమ్ భాష**



రాయచోటి మేజర్ న్యూస్: రాయచోటి పట్టణంలోని ఆర్.ఓ. ప్లాంట్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని మున్సిపల్ కమీషనర్ వాసుబాబు,జిల్లా ఆహార భద్రతా అధికారి డాక్టర్ శామీమ్ భాష వాటర్ ప్లాంట్ యజమానులకు సూచించారు. శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో ఆరో ప్లాంట్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వాసు బాబు మాట్లాడుతూ ప్రతీ నెల తప్పనిసరిగా ఆర్.ఓ. ప్లాంట్ యజమానులు ప్రభుత్వ లాబొరేటరీలో నీటి శాంపిల్ పరీక్షలు నిర్వహించి రిపోర్ట్ తీసుకోవాలని సూచించారు. నేటి నుండి పట్టణంలోని అన్ని ఆర్.ఓ.ప్లాంట్‌ల నీటి శాంపిల్ ను సేకరించి తిరుపతి లోని ల్యాబ్‌లకు పరీక్షల నిమిత్తం పంపనున్నట్లు తెలిపారు. రిపోర్ట్‌ల ఆధారంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్లాంట్లు పరిశుభ్రమైన వాతావరణంలో,అన్ని అనుమతులతో నిర్వహించుకోవాలని,నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని,సీజ్ చేయడానికి వెనకాడబొమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ డి.ఇ. సుధాకర్ నాయక్, ఎ.ఇ. కృష్ణా రెడ్డి,మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఆహార భద్రతా సిబ్బంది సీతా రామయ్య, అన్ని వార్డు ఇంజనీరింగ్ కార్యదర్శులు, ఆర్.ఓ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# యువతీ అదృశ్యంపై కేసు నమోదు



ముద్దనూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొర్రపాడు గ్రామంలో యువతీ మిస్సింగ్ అయినట్లు యస్ఐ మొయినుద్దీన్ తెలిపారు , వివరాల్లోకి వెళితే ఈ నెల 18 వ తేదీన మూలె సాయి తేజ (23) అను యువతీ కనపడక పోవడంతో ఆమె బంధువులు వెతికిన ఆమె ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తల్లి అయిన మూలె సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని యస్ఐ మొయినుద్దీన్ తెలిపారు, మహిళ ఆచూకీ తెలిసిన యెడల సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి



కాశి నాయన, మేజర్‌న్యూస్ : నర్సాపురం లోని ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయ జ్యోతిని ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా కల్పిస్తుందన్నారు అంతేకాకుండా వికలాంగులకు 6000 రూపాయలు వితంతువులకు వృద్ధాప్యులకు 4000 రూపాయలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందన్నారు ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు.

# నేడు వైసిపికి బాబులు రెడ్డి రాజీనామా?



పుల్లంపేట, మేజర్ న్యూస్ : వైసీపీ సీనియర్ నాయకులు, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి నేడు వైసీపీకి రాజీనామా చేయనున్నట్లు పాత్రికేయ సమావేశంలో ప్రకటించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 40 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నామని, రాజారెడ్డి సమయం నుండి నేడు జగన్మోహన్ రెడ్డి వరకు నిస్వార్థంగా పనిచేశామని, అయితే ప్రస్తుతం తన నాయకత్వాన్ని శంకిస్తూ, అసత్య ఆరోపణలు చేస్తున్నారని, పుల్లంపేట మండలంలో పార్టీ విజయానికి తాము ఎలా పనిచేసామో అందరికీ తెలుసని, ఇలాంటి పరిస్థితుల్లో తమ నాయకత్వం అవసరం లేదని కొందరు ఆరోపణలు చేయడం, అందుకు మరికొందరు మద్దతు పలకడం పద్ధతి కాదని, అందుకే పార్టీకి పదవికి రాజీనామా చేసి అతి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన తెలియజేశారు. మరి చూడాలి శనివారం నాడు పుల్లంపేట వైసీపీలో ఎటువంటి మార్పులు చోటుచేసుకున్నాయో వేచి చూడాల్సిందే.

# అధికార పార్టీని వీడి టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్

సంబేపల్లి, మేజర్‌న్యూస్ : సంబేపల్లి మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపీటీసీ, ప్రముఖ న్యాయవాది ఎన్ ప్రభాకర్ రెడ్డి వైసీపీ పార్టీని వీడి టిడిపిలో చేరారు .శుక్రవారం తన స్వగృహంలో రాయచోటి టిడిపి అభ్యర్థి మందపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో సంబేపల్లి ,రౌతు కుంట గ్రామ నాయకులతో తన అనుచర వర్గంతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీలో నాయకులకు కార్యకర్తలకు గౌరవం లేదన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసిపి గెలుపు కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదన్నారు. తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. మనందరం రాయచోటి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై వైద్య సిబ్బందికి అవగాహన



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో వైద్య సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని పట్టణ అగ్నిమాపక ఇన్చార్జి అధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా దినేష్ నర్సింగ్ హెూం మరియు రాఘవేంద్ర నర్సింగ్ హెూమ్ నందు సిబ్బంది, ప్రజలకు విద్యుత్ మరియు గ్యాస్ వలన జరిగే అగ్నిప్రమాదాల నివారణ మరియు వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పిస్తూ, పొగతో నిండిన గదులలో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి, నీటిలో పడి నీరు త్రాగి స్పృహ కోల్పోయిన వారికి ప్రథమ చికత్స ఎలా చేయాలి అనే విషయాల పై డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఆందోళనను విడనాడి, ఆత్మవిశ్వాసంతో చదవాలి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆందోళన చెందకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో చదువులు సాగించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ కే లలిత ఉద్భోదించారు. విద్యాలయంలోని బాలికల వసతి గృహ సముదాయంలో " ప్రేరణ " కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి లోనైనప్పుడు కౌన్సిలింగ్ సెంటర్‌ను గానీ, హెల్ప్ లైన్ సెంటర్ గాని సంప్రదించాలని సూచించారు. సమస్య ఎంత జటిలమైనదైనా పరిష్కార మార్గం ఉంటుందన్నారు. సున్నిత మనస్కు లను తోటి విద్యార్థులు గమనిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, మీ భవిష్యత్తును చక్కదిద్దుకునేందుకు ఉన్నతమైన ఆలోచనలు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయ అధికారులు మీ సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటా రని తెలిపారు. ఇటీవల జరిగిన సంఘటన నుంచి బయటికి రావాలని సూచిస్తూ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ డాక్టర్ ఎస్ సునీత, వార్డన్లు ఆచార్య మెర్సీ విజేత, డాక్టర్ అను ప్రసన్న, డా.సుమిత్ర, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల్లో కానరాని మామిడికాయలు



పీలేరు మేజర్ న్యూస్ ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలలో ఈ సంవత్సరం మామిడికాయలు కనపడటం లేదు. ప్రతి సంవత్సరం మామిడికాయలు ఎక్కువ దిగుబడి వచ్చాయి వ్యాపారస్తులు కాయలు కొని తినేవారికి సంతృప్తి పరిచే వారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం రెండు శాతం కూడాకాపు కాయలేదు. ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం డిసెంబర్ జనవరి మామిడి పూత ప్రారంభమవుతుందని భావించారు. ఫిబ్రవరి నెల దాటిన కూడా మామిడి చెట్లకు పూత రాకపోవడంతో రైతులు వ్యాపారస్తులు నిరాశకు లోనయ్యారు. రెండు జిల్లాలలో సుమారు 1,50,000 ఎకరాలలో మామిడి చెట్లు ఉన్నాయి. వరి వేరుశనగ తో పాటు ఇతర పంటలను వేసిన రైతుకు గిట్టుబాటు ధరలు కావడం లేదు. ప్రత్యామ్నాయంగా మామిడి తోటల పెంపకంపై దృష్టి పెట్టారు. నాటిన మామిడి మొక్కను ఐదు సంవత్సరాలు కాపాడుకుంటే అవి 50 సంవత్సరాలు వరకు రైతుకు కాపాడుతాయి ప్రభుత్వం మామిడి తోటలు పెంపకానికి ప్రోత్సహిస్తున్నది ఉపాధి హామీ పథకం కింద ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఉచితంగా అన్ని సదుపాయాలు కల్పిస్తూ సబ్సిడీ కింద అందిస్తున్నారు. ఈ ఐదు సంవత్సరాలలో రైతుల నెత్తిమీద స్వల్ప భారం పడుతుంది. భూస్వాములు మామిడి చెట్లు పెంపకం నర్సరీల ద్వారా మొక్కలను తెచ్చుకుని నాటుకొను చున్నారు. ఏప్రిల్ నెల నుండి మామిడికాయలను కొనుగోలు చేయుటకు రైల్వేకోడూరు నందలూరు తిరుపతి దామలచెరువు చిత్తూరు బంగారుపాలెం మదనపల్లి పుంగనూరు బి కొత్తకోట వంటి ప్రాంతాలలో రైతులు నుండి మండిల లో రైతుల ద్వారా కొనుగోలు చేయుటకు కేంద్రాలు ఉన్నాయి ఈ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు బయట రాష్ట్రాల వారు మూడు నెలల వరకు ఇక్కడే ఉంటారు వారు కాయలు కొనుగోలు చేసి వారి ప్రాంతాలలో పంపుతుంటారు. మామిడి కాయలలో బెంగళూరు, నీలం, తోతాపురి, మల్గూబ, ఇమామ్ పసంద్, పీతర్, ఖాదర్, వేనిషా వంటి రకాలు పరిస్థితి చెందినవి అంటి మామిడికాయలను జ్యూస్ ఫ్యాక్టరీలకు యజమానులు కొనుగోలు చేసి వాటి నుండి రసం తీసి వివిధ రకాల పేర్లతో అమ్ముతుంటారు ఈ సంవత్సరం రెండు శాతం కూడా పంట దిగుబడి రాకపోవడంతో రైతులు వ్యాపారుస్తులు కోట్ల రూపాయలలో నష్టపోయారు. కాసిన కొద్దిపాటి పంట కిలో 50 రూపాయల నుండి 50 రూపాయల వరకు అమ్ముడు పోయే అవకాశాలు ఉన్నాయి.

# విజ్ఞానానికి కొత్త భాష్యం చెప్పిన అమృత హస్తం





పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఉచితం అను పదానికి ఉపాధ్యాయ బృందం సరికొత్త నిర్వచనం చెప్పింది, ఇదే స్ఫూర్తితో రెండు దశాబ్దాలకు పైగా విద్యార్థుల సేవలో స్నేహితం తరిస్తోంది. ఇదే తరహాలో అమృత హస్తం విజ్ఞానానికి సరికొత్త భాష్యం చెప్పింది. 2010లో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ మంచి ఫలితాలను అందిస్తూ మన్ననలను పొందుతూ వస్తోంది. అప్పట్లో ఒకే ఒక ఉపాధ్యాయుడు 25 మంది విద్యార్థులతో స్థాపించిన ఈ ఉచిత కోచింగ్ సెంటర్ ఇంతింతై వటు డింతై అన్న చందంగా నేడు వందలాది మంది విద్యార్థు లకు చేయూతనందిస్తోంది. లింగాల మండలం కామ సముద్రం గ్రామానికి చెందిన మొమ్మెల రాజు రక్తనిధి కేంద్రంలో ఒక చిరుద్యోగి. ఉద్యోగరీత్యా పులివెందుల పట్టణంలో నివాసం ఉంటున్నారు. రెండు దశాబ్దాల క్రితం సామాజిక సేవలపై రాజు దృష్టి సారించారు. పదో తరగతి చేసిన విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష తప్పనిసరి. ధనవంతులు, సంపన్న వర్గాలు, ఉన్నత స్థాయి అధికారులు ఎలాగైనా ఎంత ఖర్చైనా వారి బిడ్డలను ఉన్నత స్థాయి చదువులకు పంపగలరు. అదే పేద విద్యార్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న రాజు లో ఉత్పన్నమైంది. ఈ క్రమంలో పేద విద్యార్థులకు పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనకు వచ్చాడు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉపాధ్యాయులతో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఉచిత కోచింగ్ సెంటర్ కొనసాగుతూనే వస్తోంది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో ఉచిత కోచింగ్ సెంటరును ఏర్పా టు చేశానన్నారు. సహకారాన్ని తాను ఎన్నటికీ మరువలేనన్నారు. తనకు అన్ని విధాలా సహకరించిన మీడియా మిత్రులకు మన స్ఫూర్తిగా అభినందనలు తెలుపుకుంటామన్నారు. ప్రస్తుతం కోచింగ్ సెంటరులో సుబ్బారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, శ్రీదేవి, వెంకటనారాయణ, ఓబుల్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, శ్యామ్ కుమార్‌రెడ్డి, రవీంద్ర, శివగంగాధర్ రెడ్డి,నాగార్జున రెడ్డి, గంగ శేఖర్ రెడ్డి, నరేంద్ర గుప్తా, సురేష్ రెడ్డి,జాకీర్ హుస్సేన్, రామాంజనేయులు, హరిప్రసాద్ రెడ్డి, విజయా నందన్ రెడ్డి కొనసాగు తున్నారన్నారు.

# ఘనంగా గజ్జ పూజ మహోత్సవం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం బొప్పా పురం గ్రామంలో వీరాంజనేయ కోలాట బృంద గజ్జపూజ మహో త్సవాన్ని రాష్ట్ర హంస అవార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య ఆధ్వర్యంలో, వారి శిష్య బృంద సహకారంతో, శుక్రవారం 30 మంది మహిళలతో, గజ్జ పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు అన్ని విధాలుగా సహకరించారు. ఈ కార్యక్రమానికి సోమల, దశరధి రామి రెడ్డి, కాకర్ల , బాలయ్య వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కళాబృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమటం గోపాల్ రెడ్డి, మొరం, శ్రీనివాస్‌రెడ్డి, కల్వకూరి, వీరబ్రహ్మం, రమణయ్య, గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ మెమో ఇచ్చిన మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చెయ్యాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్**

**- నిమ్మనపల్లి రోడ్డు యు.పి.హెచ్.సి ముందు ఆశా కార్యకర్తలు ధర్నా**



కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నిమ్మనపల్లి రోడ్డు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మెడికల్ ఆఫీసర్ వేధింపులకు నిరసనగా శుక్రవారం యు.పి.హెచ్.సి ముందు ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆశా కార్యకర్త నమస్కారం పెట్టలేదనే కక్షతో అక్రమ పద్ధతుల్లో మెమో జారీ చేయడమే కాకుండా, మెమో చేతికి ఇవ్వకుండా, వాట్సప్ గ్రూపులో పెట్టి ఆశాలను భయబ్రాంతులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశాలతో మెడికల్ ఆఫీసర్ కు సంబంధం లేదని అయినా చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని, తాను చెప్పింది వేదంగా ఆశాలు ఉండాలని అందుకే మెమోలు జారీ చేసిందని, అంతటితో ఆగకుండా ఆశాను సరెండర్ చెయ్యాలి అంటూ ఏఎన్ఎం ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఆశాలపై వేధింపులు ఉండకుండా చూడాలన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలను పట్టించు కోకుండా నియంతలాగా వ్యవహరిస్తున్న నిమ్మనపల్లి రోడ్డు యు.పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన బచ్చల వీరప్రతాప్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక గోపవరం పంచాయతీ ఆచారి కాలనీలో ఎద్దుల బండ లాగుడు పోటీలను యువనాయకులు బచ్చల వీరప్రతాప్ ప్రారంభించారు. ఈ పోటీల పందెంలో ప్రథమ బహుమతి 30000 రూపాయలు ప్రొద్దు టూరు తిమ్మయ్య కాలనీకి చెందిన పాతకోట శేషారెడ్డి ఎద్దుల గెల్చుకున్నాయి. రెండవ బహుమతి 20000 రూపాయల బహుమతిని చరణ్ తేజ్ రెడ్డి ఎద్దులు హెల్చుకున్నాయి. మూడవ బహుమతి 15000 బహుమతిని ఎంజీకే బుల్స్ కేశవ ఎద్దులు జెల్చుకున్నాయి.నాలుగవ బహుమతి 10000 రూపాయలు బహుమతిని లిల్లా బాలయ్య ఎద్దులు గేల్చుకున్నాయి. ఐదావ బహుమతి 7,500ను బురుసాధు వీధికి చెందిన మూ లే రేవంత్ రెడ్డి ఎద్దులు గెల్చుకున్నాయి.ఆరవ బహుమతి దొరసాని పల్లెకు చెందిన కుర్రా ఆదిత్య యాదవ్ ఎద్దులు బహుమతులు గెలుచుకున్నాయి. కొత్త పల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆహూతులకు భోజన ఏర్పాట్లు చేశారు. వ్యాఖ్యాతగా నరసింహులు వ్యవహించారు.

# జెబిఎన్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫారంను అందుకున్న రవిశంకర్



కడప అర్బన్, మేజర్‌న్యూస్: బీవి (జేడీ) లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ (జెబీఎన్‌పి) పులివెందుల అసెంబ్లీ సీటును ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న దాసరి రవిశంకర్ కు కేటాయించారు. ఇందులో భాగంగా శుక్రవారం విజయవాడలోని ఆపార్టీ కార్యాలయంలో అభ్యర్థి దాసరి రవిశంకర్ కు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ పోతిన వెంకట రామారావు బి ఫారంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ తమ పార్టీకి కేటాయించిన టార్చ్ లైట్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని రవిశంకర్ ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. తాను గెలిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గాని ఏం అవసరమో అవన్నీ వచ్చేలా పని చేస్తానని అన్నారు. తాను గతంలో జనసేన పార్టీలో కూడా నియోజకవర్గ ఇన్‌చార్జి పనిచేశానని అయితే తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు జేడీ లక్ష్మీనారాయణకు ఉన్న రాజకీయ పరిజ్ఞానానికి ఆకర్షితుడనై జెబీఎన్‌పి లో చేరడం జరుగిందని తనకున్న కమిట్మెంటు ను గుర్తించి పార్టీ లో సముచిత స్థానం కల్పించారని చెప్పారు. పులివెందుల నియోజకవర్గ అభ్యర్థిగా తన పేరును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే సీటును కేటాయించడం పట్ల పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణకు ప్రధాన కార్యదర్శి వెంకట రామారావుకు రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకట్టుకున్న ఫ్లాష్ మ్యాబ్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఈ నెల 25 మరియు 26వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఆశ్వ 2కె24 కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఫ్లాష్ మ్యాబ్ ను ఏర్పాటు చేశారు.కళాశాల విద్యార్థులు వివిధ పాటలకు డాన్స్ చేసి విద్యార్థులు శ్రోతలను అలరించారు. ఈ నెల 25 మరియు 26వ తేదీలలో జరుగు ఈ అశ్వ కార్యక్రమానికి సినీతారలు మరియు సింగర్లు వస్తున్నట్లు ఆయన అన్నారు.25వ తేదీన కార్తికేయ సినీమా హీరో నిఖిల్ ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్ ఆర్.జె.సూర్య 26వ తేదీన ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్, సింధూజా శ్రీనివాసన్ ఎం.పర్ణికలు రాబోతున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులను అలరించడానికి కార్యక్రమాలను కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తు న్నట్లు, ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు.

# చేనేతకార్మికుడి పై హత్యాయత్నం

మదనపల్లి మేజర్ న్యూస్ : మదనపల్లిలో ఓ సంఘానికి చెందిన కొందరు వ్యక్తులు చేనేత కార్మికుడి పై హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై వివరాలు.. పట్టణంలోని చంద్ర కాలనీలో కాపురం ఉంటున్న గురునాథం( 36) చేనేత కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మనస్పర్థలు వచ్చి భార్య సావిత్రి తో మూడు నెలల క్రితం విడాకులు తీసుకున్నాడు. గురునాథమును హతమార్చి ఇంటిని కా చేయాలని పథకం ప్రకారం శుక్రవారం శుక్రవారం గురునాథం ఇంట్లో ఉండగా ఒక్కసారిగా పలువురు దాడి చేసి, నోటికి గుడ్డలు కుక్కి, సమీపంలోని గుట్టలోనికి తీసుకెళ్లి, కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డారు. స్పృహ కోల్పోవడంతో చనిపోయాడని వదిలేసి నిందితులు పరారయ్యారు. స్థానికులు గుర్తించి బాధితున్నే జిల్లా ఆసుపత్రికి తరలించగా, ప్రాణాపాయం తప్పి బయటపడ్డాడు. జరిగిన ఘటనపై బాధ్యతలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.